


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 24-12-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 90 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఖచ్చితమైన పర్యవేక్షణ ఉండాలి

### ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి



అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి సచివాలయం వద్ద 1902 నంబరును కచ్చితంగా ప్రదర్శించాలని.. ప్రజలల సమస్యలు తెలియజేయడంతో పాటు సిబ్బంది పనితీరుపై ఫీడ్ బ్యాక్ తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థపై తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జగన్ సమీక్ష నిర్వహించారు.

సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారు. శిక్షణ పూర్తయిన తర్వాత శాఖాపరమైన పరీక్ష నిర్వహించాలని.. అందులో అర్హత పొందితేనే వారికి ప్రొబేషనరీ పిరియడ్ పూర్తవుతుందని చెప్పారు. దీనికోసం ప్రతి 3 నెలలకోసారి పరీక్ష నిర్వహించేలా చూడాలన్నారు. గ్రామ సచివాలయంలోనే రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభిస్తున్న దృష్ట్యా ఈ మేరకు తగిన సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో వ్యవసాయ కమిటీలు ఉన్నందున వాటితో సమన్వయం చేసుకునేందుకు గ్రామ స్థాయి కమిటీలు కూడా ఏర్పాటు చేయాలని సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.

## డీటీహెచ్ మార్గదర్శకాలకు సవరణ..
## 20 ఏండ్లకు లైసెన్స్



న్యూఢిల్లీ: డైరెక్ట్ టు హోమ్ టెలివిజన్ (డీటీహెచ్) మార్గదర్శ కాలను కేంద్ర ప్రభుత్వం సవరించింది. ఇకపై డీటీహెచ్ లైసెన్స్‌ను 20 ఏండ్లకు ఇస్తారు. లైసెన్స్ రుసుమును త్రైమాసిక ప్రాతిపదికన వసూలు చేస్తారు. బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ తెలిపారు.

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (TRAI) ప్రకారం ఇప్పటి వరకు డీటీహెచ్, ఎంఎస్‌వో వంటి అన్ని సర్వీసు ప్రొవైడర్లకు లైసెన్స్‌ను 10 ఏండ్ల కాలనానికి జారీ చేస్తుండగా తాజాగా దీనిని 20 ఏండ్లకు పెంచినట్లు

తరువాయి 2లో..

## సీఎం జగన్‌ను కలిసిన ఆదిత్యనాథ్ దాస్



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్న ఆదిత్యనాథ్ దాస్ బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు డీజీపీ గౌతం సవాంగ్ కూడా ఉన్నారు. కాగా ప్రస్తుత సీఎస్ నీలం సాహ్ని ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు నూతన సీఎస్‌గా ఆదిత్యనాథ్ దాస్ బాధ్యతలు స్వీకరిస్తారు.

## సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి

**• మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశం • ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం**



విజయనగరం : జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. దీనికోసం రెండు రోజుల్లో సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆయన సూచించారు. సాగునీటి ప్రాజెక్టు పనులపై ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు తదితర అంశాలను ఆయా ప్రాజెక్టుల వారీగా వివరించారు. విజయనగరం లాంటి జిల్లాకు సాగునీరు, వ్యవసాయం అత్యంత ప్రాధాన్యతాంశాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మంత్రి బొత్స సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని చెప్పారు.

మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని, ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో సానుకూలంగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టులు ఏమాత్రం ముందుకు సాగడం లేదని అన్నారు. తోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించి గతంలో తన హయాంలోనే సుమారు 80శాతం పనులు పూర్తి అయ్యాయని, గత ప్రభుత్వ హయాంలో మరో 12 శాతం పనులు జరిగాయని, మిగిలిన పనులను ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్నించారు. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా అధికారులు నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నారని అన్నారు. జిల్లాలో మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే, జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి పరిష్కరించుకొనేందుకు రెండు రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌ఏ బొత్స అప్పలనరసయ్య, జాయింట్ కలెక్టర్ డాక్టర్ జి.సి.కిశోర్ కుమార్, సబ్ కలెక్టర్ విదేహ ఖరే, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ బిహెచ్ భవానీశంకర్, వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు, వివిధ ప్రాజెక్టుల ఎస్ఇలు, ఇఇ లు, డిఇలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్కరణల్లో ఏపీ నెంబర్‌వన్

న్యూఢిల్లీ : స్థానిక సంస్థల సంస్కరణల్లో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు నెంబర్ వన్ స్థానంలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం కితాబునిచ్చింది. మెరుగైన ప్రజారోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణ, స్థానిక సంస్థల ఆర్థిక వనరుల బలోపేతం, మెరుగైన పౌర సేవలను కేంద్రం గుర్తించింది. మరింత రుణ సౌకర్యానికి అనుమతినిచ్చింది. ఏపీకి 2,525 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్‌కు 2,373 కోట్ల రూపాయలు రుణ సౌకర్యం కల్పించింది. కరోనా సంక్షోభం నేపథ్యంలో రాష్ట్రాల జీఎస్‌డీపీపై రెండు శాతం అదనంగా రుణం తీసుకునే సౌకర్యానిచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఓ నాలుగు సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు మాత్రమే రుణ సౌకర్యానికి అవకాశం ఇవ్వగా.. ఏపీ ఆ సంస్కరణలను విజయవంతంగా అమలు చేసింది.

## జనవరి 9న అమ్మఒడి అందజేస్తాం



తిరుపతి : ఈ నెల 26లోపు అమ్మ ఒడి లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఆయన బుధవారమిక్కడ మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల్లో అభ్యర్థుల జాబితా పెడతామని, అందులో పేరులేని అర్హులైనవారు మళ్లీ నమోదు చేసుకోవచ్చని అన్నారు. 30న తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జనవరి 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమ్మ ఒడి నగదును తల్లుల ఖాతాలో వేస్తామన్నారు. ప్రయివేటు స్కూల్

తరువాయి 2లో..

## యాప్‌ల మాయలో పడొద్దు : ఆర్‌బీఐ

### ఎవరికీ వ్యక్తిగత వివరాలివ్వొద్దని సూచన



ముంబయి: ఆన్‌లైన్ దా'రుణ' యాప్‌ల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) స్పందించింది. తెలంగాణ సహా దేశంలో పలుచోట్ల రుణ యాప్‌లపై ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపథ్యంలో అలాంటి యాప్‌ల ఉచ్చులో పడొద్దని, వ్యక్తిగత వివరాలు, పత్రాలు ఎవరికీ ఇవ్వొద్దని ప్రజలకు సూచించింది. ఆర్‌బీఐ, ఎన్‌బీఎఫ్‌సీకి లోబడి ఉన్న సంస్థల వద్దే రుణాలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆర్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) యోగేశ్ దయాల్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

సులువుగా రుణాలు ఇస్తున్నారన్న కారణంతో వ్యక్తులు, చిన్న వ్యాపారులు ఈ యాప్‌లకు ఆకర్షితులు అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీజీఎం పేర్కొన్నారు. తీరా రుణాలు ఇచ్చాక అధిక వడ్డీ, హిడెన్ ఛార్జీల పేరిట అధిక మొత్తాలు వసూలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. రుణాలు తిరిగి చెల్లించే విషయంలో దారుణంగా వ్యవహరిస్తున్నాయని, అంతేకాకుండా ముందస్తుగా కుదిరిన ఒప్పందాన్ని దుర్వినియోగం చేస్తూ రుణ గ్రహీతల ఫోన్ల నుంచి వ్యక్తిగత డేటాను వినియోగించడం ఆమోద యోగ్యం కాదన్నారు. యాప్‌ల మోసాలపై ఆర్‌బీఐకి చెందిన sachet.rbi.org.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని యోగేశ్ దయాల్ సూచించారు. ప్రజలు కేవలం ఆర్‌బీఐ వద్ద గుర్తింపు పొందిన బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) వద్ద మాత్రమే రుణాలు తీసుకోవాలన్నారు. అలాగే ఆర్‌బీఐ గుర్తింపు పొందిన బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీల డిజిటల్ రుణ యాప్‌లు సైతం గుర్తింపు వివరాలను వినియోగదారుల ముందుంచాలని సూచించారు. గుర్తింపు పొందిన రుణ యాప్‌లపై ఫిర్యాదుల కోసం https://cms.rbi.org.inను సంప్రదించాలని సూచించారు.

మరోవైపు ఆన్‌లైన్‌లో రుణం ఇస్తామంటూ వేధింపులకు గురిచేస్తున్న వ్యవహారంలో ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు మొత్తం 11 మందిని అరెస్టు చేశారు. దిల్లీలో ఐదుగురు, హైదరాబాద్‌లో ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని హైదరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. హైదరాబాద్, దిల్లీ, గురుగ్రామ్‌తో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో నాలుగైదు నెలల క్రితం పక్కా ప్రణాళికతో రుణాలిచ్చే యాప్‌ల సేవలు

తరువాయి 2లో..

## అన్ని లేఅవుట్‌లలో లెవలింగ్ పనులు, అంతర్గత రోడ్ల ఏర్పాటు సక్రమంగా వుండేలా చూసుకోవాలి

### జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్




విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను కోరారు. బుధవారం నాడు ఆయన ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం పై నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, తాహశీల్దారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి జనవరి 7వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని షెడ్యూలు చేసుకోవాలని తెలిపారు. శాసన సభ్యులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అన్ని లేఅవుట్ లలో లెవలింగ్ పనులు, అంతర్గత రోడ్ల ఏర్పాటు సక్రమంగా వుండేలా చూసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారి సంబంధిత నియోజకవర్గంలోని తాహశీల్దారులతో కార్యక్రమ నిర్వహణ పై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వి.ఆర్.ఒ.లు, వి.ఆర్.ఎ.లు., గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు అందరినీ కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములను చేయాలని కోరారు. అన్ని

తరువాయి 2లో..






# పీఎంపాలెం బేతని లో క్రిస్మస్ సంబరాలు



మధురవాడ : ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారని. జీసస్ జన్మించి నేటికి రెండు వేల సంవత్సరాలు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను పొందుతున్నారని బేతని సంస్థల చైర్మన్, ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ఏసుపాదం అన్నారు. మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డు పీఎం పాలెం బేతని చర్చి ప్రాంగణంలో క్రిస్టమస్ వేడుకలను అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,అలాగే పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, అనంతరం ఏసుపాదం మాట్లాడుతూ కరుణా మయుడుతో తనకున్న అనుబంధాన్ని పంచుకొన్నారు, అలాగే పీఎంపాలెం లో గిరిజనలు, పేదలకు కోసం ఒక హాస్పిటల్ కట్టి గిరిజనములకు హెలికాప్టర్ ద్వారా కూడా సేవలు అందిస్తానని కొన్ని అడ్డంకుల కారణంగా నిర్మించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం మంత్రి అవంతి మాట్లాడుతూ యేసుపాదంగం మా కుటుంబానికి ఆప్తుల న్నారు. అలాగే క్రిస్టమస్ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం చాల ఆనందంగా ఉందన్నారు. పీఎంపాలెంలో ఆసుపత్రి నిర్మాణానికి సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్తానని,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 22 రకాల సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. క్రిస్మస్ రోజున 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేసారు. అలాగే మహిళలకు చీరలు పంపిణీ చేశారు కార్యక్రమంలో 6 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ముత్తంశెట్టి లక్ష్మి ప్రియాంక,శ్రవణ్,వైస్సార్సీపీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్,5 ,7 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పాతిన సంధ్య లావణ్య,పోతిన లక్ష్మి పరమేశ్వరి, 6,7 వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు,పోతిన శ్రీనివాసు,రోశి రెడ్డి,ఈఎన్ఎస్ చంద్రరావు, దాసరి శ్రీను,వాండ్రాసి రవి,పోతిన ఎల్లాజీ,అల్లాడ లింగేశ్వరరావు బేతని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నాడు - నేడు పనులను పరిశీలించిన అదనపు కమిషనర్



విశాఖపట్నం :- జీవిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు నాల్గవ జోన్ పరిధిలోని 47వ వార్డులో గల శ్రీహరిపురం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాలలో జరుగుచున్న నాడు-నేడు పనుల పురోగతిని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయుటకు గాను సంబందిత అధికారులతో ప్రతీ రోజూ చర్చించాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకొనే బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఉందని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా, పిల్లలకు పరిశు భ్రతపై అవగాహనను ఉపాధ్యాయులు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా, తడి-పొడి వేరు చేసి చెత్తను అందించడం, చేతులు శు భ్రంగా కడుక్కోవడం, ప్లాస్టిక్ బ్యాగులు ఉపయోగం నిషేధం వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలను ప్రతీరోజూ శుభ్రపరచాలని, శానిటరి ఇన్ స్పెక్టరును ఆదేశించారు. 10వ తరగతిలో ఉన్నతస్థాయి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు, 47వ వార్డు శానిటరీ ఇన్ స్పెక్టరు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రంలో శ్రీనివాస్‌కు డాక్టరేట్

**ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి డోగిపర్తి శ్రీనివాస్‌కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు పి.యస్.వి సుబ్బారావు పర్యవేక్షణలో ' సింథసిస్ అండ్ స్టడీ ఆఫ్ స్ట్రక్చరల్, డై ఎలక్ట్రిక్ అండ్ ఇంపిడెన్స్ ప్రోపర్టీస్ ఆఫ్ కాల్షియం అండ్ బేరియం అయాన్ సబ్టిట్యూటెడ్ లెడ్ టైటనేట్ సిరామిక్స్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను వర్సిటీ ఆచార్యులు అభినందించారు.



*ప్రతి వ్యక్తి విజయం వెనుక నిరంతర కృషి పట్టుదల అంకిత భావం దీనికి నిదర్శనం మన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొణతాల వెంకటరావు కశింకోట మండలం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల నూకునాయుడు అన్నారు వెంకటరావు గారికి విశాఖపట్నం రూలర్ జిల్లా విజిలెన్స్ కమిటీ నెంబర్ గా నియమించినందుకు కశింకోట మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందం తెలియపరిచారు ఈకార్యక్రమంలో నరసింగబిల్లి తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ కోన వీర వెంకటసత్యనారాయణ కోన నాగేశ్వరావు పప్పల గోవింద పాల్గొన్నారు.*



# జనవరి 9న అమ్మఒడి అందజేస్తాం

విద్యార్థులకు కూడా అమ్మ ఒడిని ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దమనసుతో ప్రకటించారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ప్రతి స్కూల్ యాజమాన్యం పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. అమ్మ ఒడి డబ్బులను ఫీజులకు ముడిపెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతేడాది ఫీజు 70శాతం మాత్రమే తీసుకోవాలన్నారు. అమ్మ ఒడి డబ్బును ఫీజులతో ముడి పెట్టటం ఆక్షేపణీయమని, ఇలాంటి పని ఏ స్కూల్ యాజమాన్యం చేసినా ఒప్పుకునేది లేదని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

**అన్ని లేఅవుట్ లలో లెవలింగ్ పనులు, అంతర్గత రోడ్ల ఏర్పాటు సక్రమంగా వుండేలా చుకోవాలి**

లేఅవుట్ ల వద్ద బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, లబ్దిదారుల జాబితాను, అనర్హుల జాబితాను సిద్ధంగా వుంచుకోవాలని తెలిపారు. డిసెంబరు 15వ తేదీ వరకు వచ్చిన అన్ని దరఖాస్తులను పరిష్కరించి అర్హులైన వారందరికి ఇళ్లపట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, వచ్చిన ప్రతి దరఖాస్తును 90 రోజులలోగా పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలను ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు యం.వేణుగోపాల్ రెడ్డి, పి.అరుణ్ బాబు, డి.ఆర్.ఒ.ప్రసాద్, డ్వామా పి.డి.సందీప్, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆ యాప్‌ల మాయలో పడొద్దు : ఆర్‌బీఐ

మొదలయ్యాయి. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని బేగంపేట, పంజాగుట్ట ప్రాంతాల్లో మూడు కాల్‌సెంటర్లు నిర్వహిస్తున్నారు. సీసీఎస్ పోలీసులు ఢిల్లీ, హైదరాబాద్‌లలో చేపట్టిన దాడుల్లో నిందితులను అరెస్ట్ చేశారు.

## డీటీహెచ్ మార్గదర్శకాలకు సవరణ.. 20 ఏండ్లకు లైసెన్స్

వివరించారు.

మరోవైపు ఫిల్మ్స్ డివిజన్, డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్స్, నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా, చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీలను నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో విలీనం చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ప్రకాష్ జవదేకర్ తెలిపారు.

ఎస్సీ విద్యార్థులకు రూ. 59,000 కోట్ల స్కాలర్‌షిప్‌లు

కాగా, 4 కోట్లకు పైగా ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) విద్యార్థులకు ఐదేండ్లలో 59,000 కోట్ల విలువైన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసే పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి తవర్‌చంద్ గెహ్లాట్ చెప్పారు. ఇందులో రూ.35,534 కోట్లు కేంద్రం ఖర్చు చేస్తుందని, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని వివరించారు.

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు




తిరుమల : డిసెంబర్ 25వ తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి వైకుంఠ దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు బుధవారం తిరుమల వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి తనిఖీలు నిర్వహించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, శ్రీవారి ఆలయం, భక్తులు భౌతిక దూరం వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో జవహర్ రెడ్డి మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా ఇరవై వేల టిక్కెట్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు ఆఫ్‌లైన్‌లో రేపటి నుంచి స్థానిక భక్తుల కోసం పది వేల టిక్కెట్లు విడుదల చేశామన్నారు. టిక్కెట్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ ఈవో సూచించారు. చదవండి: వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరిమిత సంఖ్యలోనే స్వామి వారి దర్శనానికి భక్తులకు అనుమతిస్తున్నామన్నారు. డిసెంబరు 25వ తేదీ నుంచి జనవరి 3వ తేదీ వరకూ రోజుకు ముప్పై వేల మంది భక్తులకు మాత్రమే దర్శనం కల్పిస్తామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజు మూడు వేల నుంచి నాలుగు వేల మంది వీఐపీలు ఉదయం 4 గంటల నుంచి వీఐపీ భక్తులకు, 8 గంటల నుంచి సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభిస్తామని తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సర్వదర్శనం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామని వెల్లడించారు. పది రోజుల పాటు టిక్కెట్లు లేని భక్తులు కొండకు రావద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇందుకు టీటీడీ భక్తులు సహకరించాలని కోరుతున్నట్లు టీటీడీ ఈవో జవహర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇళ్ళ పట్టాలకు వివాదంలో ఉన్న భూమిని ఎలా కొంటారు..??

*- ధర్మ సాగరంలో సర్వే నంబర్ 51 (1) లో 60 సెంట్లు కొనుగోలు అక్రమం..?!*

*- బాధితురాలు సిరిపురపు ఇందిరా రాణి సబ్ కలెక్టర్కు ఫిర్యాదు*



వివరాలు వెల్లడిస్తున్న సిరిపురపు ఇందిరా రాణి

నర్సీపట్నం : ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాలు పంపిణీకి వివాదంలో ఉన్న భూములను ఎలా కొనుగోలు చేస్తారని ధర్మసాగరం నుండి బాధితురాలు సిరిపురపు ఇందిరా రాణి ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు స్థానిక సబ్ కలెక్టర్కు ఆమె ఫిర్యాదు చేశారు. ఇటీవల ఇక్కడ పని చేసిన తాసిల్దారు శ్రీనివాసరావు సర్వే నంబర్ 51 (1) లో 60 సెంట్ల భూమిని 11 లక్షల 25 వేలకు కొనుగోలు చేశారు. ఇదే విషయమై.... ఈ భూమి మాకు చెందినదనీ, ప్రస్తుతం ఆ సర్వే నెంబర్ కు ఉన్న పాస్ పుస్తకాలు దొంగ పాస్ పుస్తకాలు అని ఫిబ్రవరి నెలలో తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామన్నారు. అయినప్పటికీ తాసిల్దార్ మీకు న్యాయం చేస్తానని బాధితురాలికి చెప్పి మార్చి నెలలో చెల్లుబాటు కాని పాస్ పుస్తకాలు ఉన్న వ్యక్తికి నగదును జమ చేశారన్నారు. విషయాన్ని తెలుసుకున్న బాధితురాలు తాసిల్దార్ను నిలదీసింది. విషయం తెలుసుకున్న తాసిల్దారు పాస్ పుస్తకాలు రద్దు కాబడిన, చెల్లని పాసు పుస్తకాల ను కలిగి ఉన్న వ్యక్తినుండి 11 లక్షల రూపా యలు రికవరీ చేసేందుకు ప్రయత్నించారన్నారు. జమ అయిన రెండు రోజుల్లోనే 11 లక్షల రూపాయలు ఖర్చు చేశేశానని, ఆమె తెలియజే యడంతో తాసిల్దార్ తెల్ల మొహం వేశారు. ఏదోవిధంగా కూర్చొని మాట్లాడుకొని రాజీ పడాలనీ కోరారన్నారు.నా భూమి నాకు ఇప్పించండి లేదా నాకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఇప్పించండి అని ఇందిరారాణి వెంురపెట్టుకున్నానన్నారు. తాసిల్దారు తనకు న్యాయం చేయలేదంటూ అప్పటి ఆర్డీవో శివలక్ష్మి జ్యోతికి ఫిర్యాదు చేసానన్నారు. తాసిల్దార్ చేసింది తప్పు అని అతనిపై ఫిర్యాదు ఇవ్వాలని ఆర్డీవో కోరగా,..... తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈలోగా ఆర్డిఓ ట్రాన్స్ఫర్ అయ్యారు. కథ మళ్లీ మొదటికి వచ్చింది నా భూమిని పంపిణీ చేసేందుకు అధికారులు సన్నద్ధమ వుతున్నారు. ఈ క్రమంలో నాకు చెందిన భూమికి నాకు నష్ట పరిహారం ఇవ్వకుండా....... ఎలా పంపిణీ చేస్తారని ఆమె నిలదీస్తున్నానన్నారు. దీనికి సమాధానం చెప్పేందుకు ప్రస్తుతం తహాశీల్దార్ పై అధికారులతో మాట్లాడి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తానని ఆమెకు హామీ ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో తన భూమిని ఎవరికి పంపిణీ చేయవద్దని ఆమె వేడుకుంటున్నాను అన్నారు. దీనికి సంబంధించి ప్రస్తుతం కోర్టులో కేసు ఉందని కేసు యొక్క స్టేటస్ వివరాలను స్థానిక తాసిల్దార్ కు తెలియ చేశానని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

# హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు..



శ్రీకాకుళం (నేర విభాగం): శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం తోట పాలెం పంచాయతీ తవిటయ్య నగర్ చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి శాంతి మహంతి సత్యనారాయణ హత్య కేసులో ముగ్గురు నిందితులకు యావజ్జీవ శిక్ష పడింది.

ఇక వివరాల్లోకి వెళితే 2014 తో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన 3 వా అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పి.అన్నపూర్ణ ముగ్గురికి జీవితఖైదు విధిస్తూ మంగళవారం సాయంకాలం తీర్పునిచ్చారు, కేసు వివరాలు పరిశీలిస్తే సంత సీతాపురం పంచాయతీ పరిధిలోని అల్ల .డి.వి ప్రాంతంలో 2014 నవంబర్ 26 నా గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం బయటపడింది. అప్పటికి ఆ మృతదేహం పాక్షికంగా కాలిపోయింది , ఈ సంఘటనపై అప్పటి గ్రామ రెవెన్యూ అధికారి జి. వెంకటరమణ మూర్తి ఫిర్యాదు మేరకు ఏచర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది, ఈ కేసును జి. ఆర్ .పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ .విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా దర్యాప్తు చేశారు విచారణలో మృతదేహం రియల్ ఎస్టేట్ వ్యాపారి శాంతి మహంతి సత్యనారాయణ గా గుర్తించారు, కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపిన పోలీసులు ఈ హత్యకు మృతుడి భార్య వెంకట సునీత నే ప్రధాన నిందితురాలు గా సాక్ష్యాలను బట్టి గుర్తించారు, ఈ హత్య కేసులో ఈమెకు సహకరించిన బస్సువాని వెంకట్, పట్నాయక్ రాజు ఇద్దరు పైన హత్య కేసు నమోదు కాబడినది, పైన పేర్కొన్న 3 నిందితులకు జీవిత ఖైదును కేసు సాక్ష్యాలను పరిశీలించిన శ్రీకాకుళం జిల్లా మూడవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పి. అన్నపూర్ణ మంగళవారం సాయంత్రం తీర్పునిచ్చారు, ఈ కేసులో సమర్థవంతంగా సాక్ష్యాలు సేకరించడంలో నిందితులకు శిక్ష పడేటట్లు చేసిన జె .ఆర్ .పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ అయినా విజయ్ కుమార్ కు, పైన పేర్కొన్న ముగ్గురు నిందితులకు శిక్ష పడినట్లు చేసిన అయినా పుట్టాఅంజిని కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అప్రమత్తంగా ఉన్నాం : డీజీపీ సవాంగ్



అమరాతి : కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైందని ఆంధ్రప్రదేశ్ డీజేపీ గౌతం సవాంగ్ అన్నారు. ఏపీలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడూతూ..కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తగా వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించామని, కలెక్టర్లు, ఎస్పీలతో సంప్రదిస్తున్నామని చెప్పారు. నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పోలీసు స్టేషన్?లో పాటు లాకప్‌లతో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వంతో సంప్రదించిన తర్వాతే ఈ రకమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

శీతాకాలం కనుక కోవిడ్ జాగ్రత్తలు మరింతగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

## కొత్త రకం కరోనాపై అప్రమత్తమైన ఆంధ్రప్రదేశ్

*- వెబ్ పోర్టల్లో నమోదు తర్వాతే అనుమతి - రాష్ట్ర వ్యాప్తంగా 21వేల ప్రత్యేక బృందాలు*

విజయవాడ : కరోనా కొత్త వైరస్‌పై అమ్రమత్తంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ అన్నారు. బ్రిటన్ నుంచి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా తమ వివరాలని వైద్య ఆరోగ్యశాఖ వెబ్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, లేకపోతే వారిని రాష్ట్రంలోకి అనుమతించం అని స్పష్టం చేశారు. ఏపీకి వచ్చే ప్రయాణికులపై పూర్తి స్థాయిలో మోనిటరింగ్ ఉందని, ఇప్పటికే యూకే నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలు సేకరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 21 వేల బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని వెల్లడించారు.

బ్రిటన్లో వేగంగా వైరస్ వ్యాప్తి చెందుతోందని కేంద్రం హెచ్చరికలు జారీ చేయగా, ఇప్పటికే అన్నిజిల్లాల కలెక్టర్లకి తగిన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.

# జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు భిక్షాటన




గాజువాక: పాత గాజువాక జంక్షన్ లో జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం కు ఏపీ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు జి.సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ గత మూడు మాసాల బకాయి జీతాలు, అరు మాసాల హెల్త్ అలవెన్స్ నేటికి చెల్లించకపోవడంతో క్రిస్టమస్ పండక్కి దూరంగా ఉంటున్న కార్మికుల పట్ల సీఎం జగన్ మోహన్ రెడ్డి బకాయి జీతాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఏపీ కార్పొరేషన్ (ఆప్కాస్) పేరు సాకుతో బకాయి జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో, లాక్ డౌన్ విధించిన టైంలో, మున్సిపల్ కార్మికులు సేవ ఎనలేనిదని, ఆహా అంటూ ఈరోజు ఫస్టులు ఉంచటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇటు క్రిస్టియన్స పండగ క్రిస్మస్ కు జీతాల్లేక, అప్పు దొరక, పండగ మర్చిపోయే పరిస్థితిలో ఉన్నారని అన్నారు. వెంటనే బకాయి జీతాలు, హెల్త్ అలవెన్సు చెల్లించవలసినదిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమస్యలు పరిష్కరించలేని ఎడల ఈ నెల 30 వ తారీకు నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్టు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ బిక్షాటన కార్యక్రమంలో గొలగాని అప్పారావు. నక్క నాగరాజు, రాము,బాల్రాజు, హేమ కుమారు, అప్పల్రాజు, నూకరాజు, సంతోష్, మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పోరాటానికి మద్దతుగా నిరాహార దీక్ష...



కంచరపాలెం : రైతుల పోరాటానికి మద్దతుగా మాధవధారలో ప్రజా సంఘాల నిరాహార దీక్ష. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డిల్లీ చుట్టుపక్కల గత 27 రోజులుగా వీరోచితంగా పోరాడుతున్న రైతులకు మద్దతుగా మాధవధారలో సిఐటియు, డివై ఎఫ్ఐ, ఐద్వా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ నిరసన దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ రైతుల పోరాటం అమోఘం అని అన్నారు. ఈ పోరాటంలో రైతులు గెలవాలని, రైతులకు అండగా ప్రజలంతా నిలబడాలని అన్నారు. ఈ 3 చట్టాలను మోడీ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే ఈ ప్రభుత్వాలు దేశం సంపదను కార్పొరేట్లకు ఇచ్చేశారని, చివరకు వ్యవసాయాన్ని కూడా అంబానీ, అదాని, ఐటిసి వంటి కార్పొరేట్ లకు ఇచ్చేస్తే ప్రజలకు ఆహార భద్రత లేకుండా పోతుంది అని అన్నారు. ఈ పోరాటాన్ని మరింతగా అభివృద్ధి చేసి రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు.

రైతులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం అబద్ధపు ప్రచారం అదేపనిగా చేస్తోందని విమర్శించారు. ఈకార్యక్రమంలో కంచరపాలెం 50 వ వార్డు టీడీపి కార్పోరేటర్ అభ్యర్థి సనపల వరప్రశాద్ మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న జీవ క్రాంతి-అమూల్ పాల విలువ పథకాలు ప్రారంభం



పెందుర్తి : వైయస్సార్ చేయూత పథకం లో భాగంగా జగనన్న జీవ క్రాంతి మరియు అమూల్ పాల వెల్లువ పథకాలను పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజు



గవరపాలెం పంచాయితీ గొల్లవపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు దీనిలో భాగంగా యూనిట్ కి మూడు గొర్రెలు చొప్పున లబ్ధిదారులకు అందజేశారు.

# లోగిశ గణేశ్ కి జాతీయ అవార్డు



సింహాచలం : విశాఖజిల్లాపరిషత్ హల్ లో జరిగిన నేషనల్ కన్స్యూమర్ డే రోజున వివిద రంగలాలో వినియోగదారు ల కు సేవలందిచడం వలన నేషనల్ అవార్డు ను తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్స్ వికాస్ పాండే, గొర్లె శ్రీనివాస్ నాయుడు చేతులు మీదుగా విశాఖ పట్నం జిల్లా ఆర్గనెగింగ్ శక్రటరీ లోగిశ గణేష్ కి ఇవ్వడం జరిగింది సందర్భంగా లోగిశ గణేష్ మాట్లాడుతూ నాపైన బాద్యత పెరిగినది అన్నారు ఈ కార్యక్రమంలో పాండ్రకి ప్రసాద్, రాజా,వేంకటేశ్వర రావు,బాను మూర్తి, రుక్మాకరరావు మొదలగున్నవారు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు తన శ్రీ ఫర్మ్ ఇండస్ట్రీ చేయూత

## కొత్త మల్లంపేట లో వైఎస్ఆర్‌సీపీ నాయకులు పోలిరెడ్డి రాజబాబు





నర్సీపట్నం : యువకుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు తన శ్రీ ఫర్మ్ ఇండస్ట్రీ ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు గొలుగొండ మండలం కొత్త మల్లంపేట వైఎస్ఆర్ సీపీ నాయకులు పోలిరెడ్డి రాజబాబు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో గల పాఠశాలలో ఇటీవల జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 12 మందికి స్పోర్ట్స్ డ్రెస్ లను పంపిణీ చేశారు. ప్రతి ఏటా పాఠశాలలో వారిని ప్రోత్సహించేందుకు కొంత నగదు బహుమతి ఇచ్చే వారమని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న పథకాలు విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలో హాజరు నమోదు శాతం తో పాటు కొత్త అడ్మిషన్లు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజిని పాఠశాల కమిటీ చైర్మన్ జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం గోడపత్రిక ఆవిష్కరణ




గాజువాక: పెదగంట్యాడ బీసీ రోడ్ ఇండియన్ గోల్డ్స్ ఫిట్నెస్ జిమ్ లో మాతృ వందనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27వ తేదీన నిర్వహించనున్న మహా రక్తదాన శిభిరం కరపత్రాన్ని బుధవారం గాజువాక బీజేపీ కన్వినర్ కరణంరెడ్డి.నర్సింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరణంరెడ్డి.నరసింగరావు మాట్లాడుతూ డిసెంబర్ 27వ తేదీన పెదగంట్యాడలో నిర్వహిస్తున్న మహా రక్తదాన శిభిరాన్ని యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో...

జిల్లా ఎస్.సి సెల్ నాయకులు ములకలపల్లి ఈశ్వరరావు, బీజేపీ 62వ వార్డ్ అభ్యర్థి ములకలపల్లి ప్రకాష్, ట్రస్ట్ అధ్యక్షులు ములకలపల్లి వంశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ దినేష్ , జిమ్ కోచ్ మద్ది రాజు, యం. మహేష్ ,బీజేపీ నాయకులు మెరుగు నూకరాజు, జిమ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజలు

భీమునిపట్నం: భీమిలి సౌమ్యగిరిపై వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో ఎన్ఈ ఈనెల 25 న ముక్కోటి ఏకాదశి వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినాన ఆరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు వంశపారంపర్య అర్చకులు శ్రీమాన్ రొంపిచెర్ల సింగరాచార్యులు తెలిపారు. ఆ రోజు తెల్లవారు జామున 2.30 కు స్వామివారి కి పంచామృత అభిషేకం, ఉత్తర ద్వారదర్శనం జరగనున్నట్లు తెలిపారు.

ఈ పూజా కార్యక్రమంకు భక్తులు విచ్చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఈనెల 25న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురంధేశ్వరి రాక

విశాఖపట్నం : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దగ్గుపాటి పురందేశ్వరి భాద్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటి సారిగా ఈ నెల 25 వ తారీఖున విశాఖపట్నం విచ్చేయుచున్నారు. స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి 97 వ జయంతి సందర్భంగా బీజేపీ విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా ఆధ్వర్యంలో జరుగనున్న వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వస్తున్న పురందేశ్వరి గారిని విశాఖపట్నం విమానాశ్రయం వద్ద ఉదయం 7 గంటలకు ఘనంగా స్వాగతించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి తెలిపారు.

ఈ సందర్భంగా పురంధేశ్వరి రైతుల అభివృద్ధి మరియు స్వావలంబనతో కూడిన ఆత్మనిర్భరత కొరకు తీసుకు వచ్చిన నూతన వ్యవసాయ చట్టాలు 2020 పై జిల్లాలోనున్న రైతు సోదరులకు అవగాహన కల్పించి వారి సందేహ నివృత్తి కల్గించే కార్యక్రమంలో పాల్గొంటారని రవీంద్ర తెలిపారు.

ఈ కార్యక్రమం 25 వ తారీఖు శుక్రవారం నాడు ఉదయం 10:30 గంటలకు ఆనందపురం లో వున్న కింగ్స్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతుందని రవీంద్ర తెలిపారు.

## నాడు పశువులు నేడు ఆటోలు

అనంతగిరి : విశాఖ ఏజెన్సీలోని గిరిజన రైతులు పండిస్తున్న ముఖ్యమైన వాణిజ్య పంటలు పంటలు నూర్పుళ్ళు చేయాలంటే నాడు గిరిజన రైతులు పశువుల ఏర్లు పోసి చేసే వారు నాడు మాత్రం పశువులను ఇడిచి పెట్టి చాలా సులువుగా ఆటోలతో నూర్పుళ్ళు చేస్తున్నారు ఆనాటి కాలంలో మూరు?లు చేయాలంటే గంటలు గంటలు పట్టేది నేడు ఆటోలతో నూర్పుళ్ళు చేయడం వల్ల సమయం కలిసి వస్తుందని అనంతగిరి మండలం బంగారం పేట గ్రామానికి చెందిన జి మల్లేశ్వరరావు తెలిపారు,

## ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ విశాఖ స్కూల్ లో కరుణ కార్నివాల్ ఉత్సవాలు ముగింపు



భీమునిపట్నం : తక్కువ సమయంలో నే ఆన్లైన్ అభ్యసనాన్ని ఓక్రిడ్జ్ విద్యాసంస్థ తమ విద్యార్థులు కు అందించినట్లు ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ విశాఖ స్కూల్ డైరెక్టర్ అమిత్ జైన్, హెచ్ ఎం లిథియా లు చెప్పారు. తగరపువలస మహారాజుపేట లో ఉన్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో గత పదిరోజులు గా కరుణ కార్నివాల్ ఉత్సవాలు జరిగిన నేపథ్యంలో బుధవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల నుంచి వారిలో కరుణ భావం పెంపొందాలనే ఉద్దేశ్యం తో టీచర్లు తో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మానసిక సంబంధాలు,సాంప్రదాయ పద్దతులు విద్యార్థులకు అందించడంలో సరియైన తోడ్పాటు టీచర్లు అందించడంలో విజయం సాధించారనీ అన్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మాత్రం ఈ విషయాలను చక్కగా అందిపుచ్చుకున్నారనీ చెప్పారు. మన సంస్కృతులను విద్యార్థులకు అందించడం జరిగిందనీ చెప్పారు.ఓక్రిడ్జ్ విద్యార్థులు వారియొక్క టీచర్ చెప్పిన ఆన్లైన్ క్లాస్ లను విన్నారని చెప్పారు. అలాగే విద్యార్థులు ను ఇతరులకు సహాయపడే విధంగా తయారు చేసినట్లు విద్యార్థులు కూడా సేవాదృక్పదంతో కరోనా నేపథ్యంలో చుట్టు ప్రక్కల ఉన్న పేదలకు నిత్య వసర సరుకులు పంపిణీ చేశారు. సేవాదృక్పదంతో విద్యార్థులు చేయడం వలన చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## వైజాగ్ బ్రహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పివి.నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



విశాఖపట్నం : వైజాగ్ బ్రహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నవ భారత నిర్మాత స్వర్గీయ పి.వి.నరసింహారావు రి 16వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఉదయం గవర్నర్ బంగ్లా వద్దగల పి.వి. విగ్రహం దగ్గర జరిగింది. నగరంలోని ప్రముఖులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రెక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ పి.వి. నెహ్రు గారిలాగే బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలే ఆయన మేధస్సు కు నిదర్శనమని, భారతదేశ చరిత్రలో పి.వి. పేరు సువర్ణక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త చెరువు రామకోటయ్య మాట్లాడుతూ పి.వి.గారు రాసిన పుస్తకం ఇన్‌సైడర్ ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. ద్రోణంరాజు శ్రీవత్సవ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గా భూసంస్కరణలు, ప్రధాన మంత్రి గా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా మేధావి అని ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా కొన్ని కోట్లమందికి ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలిస్ అధికారి టి. ఎస్.ఆర్. ప్రసాద్, ప్రముఖ న్యాయవాది నరసింహ మూర్తి, చరణ్ కుమార్, అరుణ్ కుమార్, సుబ్రహ్మణ్యం, శంకర్ నీలు, రామభద్రుడు, పి.ఎల్. కె. మూర్తి, న్యాయవాది జయంతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

గొలుగొండ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ స్థాయి క్రీడా పోటీలు గొలుగొండ మండలంలో నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజింగ్ జి.గణేష్, పైల ప్రసాద్‌లు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 31 వరకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కబడ్డీకి రూ.500, వాలీబాల్ రూ.600, క్రికెట్ రూ.600 ఎంట్రీ ఫీజ్ చెల్లించాలన్నారు. మొదటి బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, మాన్ ఆఫ్ ద సిరీస్ కూడా ఉందన్నారు. జనవరి 13న బిజెపి నాయకులు గాదే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మరెన్ని వివరాలకు 90525 27879, 8309138306 సంప్రదించాలన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నేపాల్‌లో చైనా జోక్యం

హిమాలయ సానువుల్లో ప్రశాంతంగా ఉన్న నేపాల్‌ను భారత్, చైనా మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి రంగస్థలిగా మార్చిన ఘనత నేపాల్ ప్రధాని కేపీఎస్ ఓలిదే. తన పదవికి ముప్పు ఏర్పడటంతో పార్లమెంటును రద్దుచేసిన ఆయన దేశాన్ని సంక్షోభం వైపుగా నడిపిస్తున్నారు. తన రాజకీయ మనుగడ కోసం ఆయన భారత వ్యతిరేకతను పాచికగా వాడుతున్న తీరు నేపాల్‌కే ప్రమాదకరం. కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన ఓలికి పార్లమెంటులో కానీ, అధికార కూటమిలో కానీ పూర్తి పట్టు లేదు. ఒప్పందం ప్రకారం ఆయన రెండున్నరేండ్లకే దిగిపోయి, మావోయిస్టు నాయకుడైన పుష్ప కమాల్ దహాల్ (ప్రచండ)కు అధికారాన్ని అప్పగించాలి. కానీ తాను పదవిలో కొనసాగడానికి నేపాలీ జాతీయవాదాన్ని రెచ్చగొట్టడం మొదలుపెట్టారు. భారత్‌ను ఢీకొంటున్న మొనగాడిగా ప్రచారం చేసుకొని, హఠాత్తుగా పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు దిగారు.

భౌగోళికంగానే కాకుండా చారిత్రకంగా, సామాజికంగా కూడా భారత్‌తో నేపాల్‌కున్న సాన్నిహిత్యం విడదీయలేనిది. అక్కడి రాజకీయ పక్షాలకు భారత్‌లోని రాజకీయశక్తులతో సన్నిహిత సంబంధాలున్నాయి. అడపాదడపా విభేదాలు పెచ్చరిల్లినప్పటికీ అవి రెండు దేశాల అనుబంధాన్ని బలహీనపరచలేదు. కానీ ఓలి అధికారానికి వచ్చిన నాటినుంచి నేపాల్‌ను చైనాకు సన్నిహితంగా మార్చారు. ఓలి పదవికి ముప్పు ఏర్పడటంతో, ఆయనను కాపాడటానికి చైనా బహిరంగంగా రంగంలోకి దిగింది. దేశాధ్యక్షురాలు బిద్యాదేవి భండారీతో పాటు అధికార కూటమి నాయకులతో చైనా రాయబారి హౌ యాంకి చర్చలు జరిపారు. పరిపాలనా వ్యవహారాలలో ఓలి ఏకపక్షంగా వ్యవహరించడంతోపాటు భారత వ్యతిరేకతను ప్రదర్శించడం పట్ల మిగతా రాజకీయపక్షాలలో ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

తనను గద్దె దింపడానికి భారత్‌లో కుట్ర జరుగుతున్నదనేది ఓలి ఆరోపణ. ఎన్నికల ప్రచారంలో కూడా ఆయన భారత వ్యతిరేకతనే ప్రధానాస్త్రంగా చేసుకోవచ్చు. నేపాల్‌కు ఆహార, ఔషధాలతో సహా ఏ వస్తువులు చేరకుండా దిగ్బంధం విధించినప్పుడు అక్కడి ప్రజల్లో ఆగ్రహం చెలరేగింది. చైనా దీన్ని అవకాశంగా మార్చుకున్నది. ఇప్పటికే లడాఖ్ దగ్గర చైనాతో భారత్‌కు సరిహద్దు వివాదం రగులుతున్నది. ఈ దశలో చైనా అనుకూల శక్తులు నేపాల్‌లో తిష్ఠవేయడం ప్రమాదకరం. మయన్మార్, శ్రీలంక, మాల్దీవ్స్ తదితర దేశాల్లో భారత వ్యతిరేక ప్రభుత్వాలను ఏర్పాటుచేయడానికి చైనా పథకం ప్రకారం వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మనదేశం జాగ్రత్తగా వ్యవహరించాలి. నేపాల్ ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రజాస్వామిక శక్తులకు సంఘీభావం ప్రకటించాలి.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు



విశాఖపట్నం : విశాఖలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి , క్రీడా శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి అవంతి కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలభిషేకం చేసి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో సహా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు ప్రసాదాలు , చిత్రపటాన్ని అందించారు. కనక మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో మంత్రి అవంతి కుమార్తె డాక్టర్ ముత్తంశెట్టి లక్ష్మి ప్రియాంక, అల్లుడు అవంతి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రావణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ.. ప్రజలందరూ అమ్మ ఆశీస్సులతో సంతోషంగా, ఆరోగ్యాలతో ఉండాలన్నారు. ఈ రోజు అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జ్యోతి మాధురి, ఏఈవో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కవి సమయం

## పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : మార్గశిర ; తిథి : దశమి రా.11.34; అశ్విని పూర్తి; తె.వ.3.55ల 5.41. | గురువారం 24-12-2020

**మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బంది లెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## 25 టన్నుల ఇసుక వేలం ఖరారు



మాకవరపాలెం : అక్రమంగా పట్టుబడి సీజ్ చేసిన 24 టన్నుల ఇసుకను రూ.55వేలకు ఖరారైంది. బుధవారం మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణలో 29 కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన 25 టన్నుల ఇసుకకు పోలీస్, రెవెన్యూ అధి కారులు వేలంపాట నిర్వహిం చారు. ఈ వేలం పాటలో మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ఇసుకను దక్కించుకున్నాడు. మాకవరపాలెం ఎస్సై కరక రాము, గ్రామ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర, విఆర్వో కుమార్ సమక్షంలో వేలం పాటను నిర్వహించారు.

## వైద్య సిబ్బంది సిడిపిఓ లు సమన్వయంతో విధులు నిర్వహించండి

- గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించండి
- గర్భిణి వసతి గృహంలో గర్భిణులు చేరే విధంగా చర్యలు చేపట్టండి
- 108 లో ప్రసవాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి
- ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి అర్. కూర్మనాథ్




పార్వతీపురం :- గిరిజనుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపండి, గిరిశిఖర ప్రాంతాలలో గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రాజెక్టు అధికారి తెలిపారు. బుధవారం ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి గిరిమిత్ర సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ అధికారి కూర్మనాథ్, ఉప వైద్య ఆరోగ్య అధికారి, సి.డి.పి. ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సి.డి.పి.ఓ లు సమన్వయంతో విధులు నిర్వహించి గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. గిరిశిఖర ప్రాంతాలలో గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని, 108లో ప్రసవాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, శత శాతం ఆసుపత్రి ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అంగన్వాడీ సుపర్వేజర్లు, కార్యకర్తలు 8 ,9 నెలల గర్భిణి లకు వారికి నివాసానికి దగ్గరలో ఉన్న గర్భిణీ వసతి గృహంలో చెర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని. అలాగే ప్రతి గర్భిణీ వసతి గృహంలో సుమారు 40 మంది గర్భిణీలు వుండేలా చూసుకోవాలి అన్నారు. మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందజేయాలని ఎక్కడ ఏటువంటి

ఈ సమీక్షా సమావేశానికి డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ రవి కుమార్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్, సి.డి.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

### బయో మ్యాక్స్ ప్యూయల్ కంపెనీ పనిచేస్తున్న

# కార్మికుల జీతాలను తక్షణమే చెల్లించాలి

### - జాతీయ ఇంటక్ కార్యదర్శి మంత్రి రాజశేఖర్

గాజువాక: దువ్వాడ ఎస్ ఈ జెడ్ లోగల బయో మ్యాక్స్ ప్యూయల్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 200లకు పైగా కార్మికులకు తొమ్మిది నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, 2019 జూన్ నుండి పి.ఎప్,ఈ ఎస్ ఐ ను కూడా చెల్లించడం లేదని,కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నామని స్టీల్ ప్లాంట్ ఇంటక్ ఆఫీస్ లో ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ను కలసి వినతిపత్రం అందించి , తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. కోవిడ్-19 సమయంలో కార్మికులంతా విధులు నిర్వహించినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కోవిడ్-19 నిబంధనల ప్రకారం జీతాలు చెల్లించాలని కోరినా యాజమాన్యం జీతాలు చెల్లించలేదని, ఇటు కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యం ఈఎస్ ఐ కట్టకపోవడం వలన మెడికల్ పెసిలిటీ కోల్పోయి కుటుంబాలతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేయాలని రాజశేఖర్ ని కోరారు. అనకాపల్లి ఇంటక్ కన్వీనర్ విల్లూరి మహాలక్ష్మి నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఈ సమావేశంలో మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయం అని, యాజమాన్యం వి.ఎస్.ఇ.జెడ్ డెవలప్మెంట్ కమీసనర్ తక్షణమే స్పందించి కార్మికులకు జీతాలు అందేలా చూడాలని,ఇప్పటికే చాలా ఆలస్యమయిందని, పిఎప్ ఈఎస్ఐ వెంటనే జమచేయాలని డిమాండ్ చేసారు. కరోనా కష్టకాలంలో విధులు నిర్వర్తించి అటు కంపెనీని, ఎక్యుప్మెంట్ ను కాపాడారని,అటువంటి కార్మికులు జీతాలు లేకపోవడం వలన బార్య పుస్తులు అమ్ముకొని జీవనం సాగించడం విచారించదగ్గదని, కుటుంబ సభ్యులు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతుంటే కనీసం వైద్యం కూడా అందని పరిస్థితి అని, ఇంటక్ యూనియన్ మీ అందరికీ అండగా వుంటుందని, కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిస్కరిస్తామని, ఇటు ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వేగంగా పరిస్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇంటక్



నాయకులు విల్లూరి మహాలక్ష్మి నాయుడు, సుబ్బయ్య ,గోపిశెట్టి వెంకట్రావు మరియు బయో మ్యాక్స్ కార్మికులు పాల్గొన్నారు.

# బదిలీల్లో వెబ్ ఆప్షన్ల సమస్యలు



అచ్యుతాపురం : ఉపాధ్యాయుల బదిలీల్లో వెబ్ ఆప్సన్లు సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు . స్థానిక ఎమ్ఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయుల బదిలీల్లో వెబ్ ఆప్సన్లు నమోదు చేయుటకు బుదవారం ఉదయం 9 గం. ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు నిరీక్షించిన ఓటిపి రాలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. దింతో ఎమ్ఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు.

# ఎస్ఓఎస్ బాలల గ్రామంలో జాతీయ గణిత దినోత్సవం



భీమునిపట్నం: స్థానిక ఎస్ ఓ ఎస్ బాలల గ్రామంలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు భార తీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణిత ప్రదర్శన శాలను సంస్థ డైరెక్టర్ కోన రవీంద్ర ప్రారంభించారు.చిన్నారులు ప్రదర్శించిన మోడల్స్ పలువురిని ఆకర్షించాయి. అనంతరం జరిగిన సాం స్కృతిక కార్యక్రమంలో గణితం పై అవగాహన పెంచుతూ చేసిన నాటకం అందరినీ అబ్బుర పరించిం ది.సంస్థ డైరెక్టర్ సిబ్బంది చిన్నారులనీ మెర్చు కొని అభినందించారు.

# అందరికి అందుబాటులో నాణ్యమైన వైద్యం



అచ్యుతాపురం : అందరికి అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని ఎస్ఐ జి.లక్ష్మణరావు అన్నారు.
బుదవారం మండల కేంద్రమైన అచ్యుతా పురంలో శ్రీ విష్ణు దంత వైద్యశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్సడ్ లేజర్ సెంటర్ ను ఎస్ఐ జి లక్ష్మణరావు, ఎమ్ఈఓ సిఆర్ కె దేవరాయల్ చేతులు మీదుగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో...
వైసిపి నాయకులు ధర్మిరెడ్డి నాయుడుబాబు, లాలం శ్రీను, వైద్యధికారిణిలు రబియా పర్వీన్, అలేఖ్య తదితరులు ఉన్నారు.

# సంజీవకాలని లో రహదారికి తన సొంత ఖర్చుతో గేట్‌లు వేయించిన రెయ్యి రత్న



గాజువాక: జీవీఎంసీ 65 వార్డ్ సంజీవకాలని లో రహదారి కి గేట్ లను బీజేపీ, జనసేనపార్టీ బలపర్చిన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యిరత్న తన సొంత ఖర్చు తో ఏర్పాటు చేశారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెయ్యిరత్న మాట్లాడుతూ సంజీవ్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ లైన్ లో పరిసర ప్రాంత మహిళలు రహదారి కి గేట్ లు సమస్య పై వార్డ్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థినైన తన దృష్టికి తీసుకురావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. సొంత ఖర్చుతో రెండు లైన్లకు అటు వైపు గేట్ లు వేయించడం జరిగిందని అన్నారు. అలాగే జీవీఎంసీ బోరింగ్ సమస్య కూడా స్థానిక మహిళలు తన దృష్టి కి తీసుకొచ్చారని అదీ కూడా అధికారుల దృష్టి కి తీసుకువెళ్లి సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డ్ లో ప్రజలకు ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉంటానని, అవకాశం ఉన్న అంతవరకు ప్రజా సమస్యల పై స్పందిస్తూ దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. మన ఇంటి బాధ్యతని ఏ విధంగా అయితే తీసుకొని మన సమస్య ను మనం పరిష్కరించుకుంటామో, అలాగే మన కాలనీ బాధ్యత కూడా అంతే విదంగా మనం అందరం బాధ్యత తీసుకొని కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.రానున్న రోజుల్లో ఎలక్షన్స్ వచ్చిన రాకపోయిన ఓటమో గెలుపో తర్వాత కానీ కాలనీ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు.
కాలనీ లో గేట్లు ఏర్పాటుపై స్థానికులు రెయ్యి రత్నకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# గెలుపొందిన జట్లకు అభినందనలు



గోపాలపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు రెండవ రోజు విశాఖ పశ్చిమ నియోజకవర్గం 90 వార్డు మరియు 57 వ వార్డుల జట్లు రాయల్ స్టార్స్ మరియు సాకేత పురం మధ్య బుల్లయ్య కళాశాల మైదానంలో జరిగిన మ్యాచ్ కి ఆంధ్ర యూనివర్సిటీ పి డి విజయ్ మోహన్ గారు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.

# తొలగించిన రేషన్ కార్డులు అన్ని పునరుద్దరణ చేయాలి

### సీపీఎం మండల కార్యదర్శి కె.మోస్య



అనంతగిరి : ఉండడానికి సరైన ఇల్లు లేదు ఉన్న రేషన్ కార్డులు ఊడ పీకేశారు.. టోకురు పంచాయతీ దొర్రగుడ గ్రామంలో 1 గెమ్మెల రామన్న. 2 గెమ్మెల అప్పలస్వామి 3 తామల రామన్న రేషన్ కార్డులు తొలగించారు వీరుతో పాటు ఒక టోకురు పంచాయతీ లోనే 70 రేషన్ కార్డులు తొలగించారు బాధితులు మాట్లాడుతూ మాకు ఉండడానికి సరైన ఇల్లు లేదు కానీ ఉన్న రేషన్ కార్డులు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు... సీపీఎం మండల కార్యదర్శి కె మోస్య మాట్లాడుతూ మండలంలో తోలగించిన రేషన్ కార్డులు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు పండగ నెలల్లో బియ్యం ఇవ్వక పోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తొలగించిన రేషన్ కార్డులు అన్ని పునరుద్ధరణ చెయపోతే బాధితులతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# సేవాతత్పురుడు బలిరెడ్డి అప్పారావు



పరవాడ : పరవాడ మండలము పెదముషిడి వాడ గ్రామానికి చెందిన బలిరెడ్డి అప్పారావు నిరుపేదలుకు సేవలు అందిస్తూ సేవాతత్పు రుడుగా నిలిచారు. ఇటీవలేఅనారోగ్యంతో బాదపడుతున్న రావాడదేముడు, చెంగల గోపిలుకు ఒక్కొక్కరికి 5000రూపాయిలు మరియు నిత్యావసర సరుకులును అందించగా రావాడసోములుకు మూడువేలు రూపాయాలు మరియు నిత్యావసర సరుకులును అందజేసి నిరుపేద పట్ల మానవత్వాన్ని పెదముషిడివాడ గ్రామసర్పంచ్ అభ్యర్ధి బలిరెడ్డి అప్పారావు చాటుకున్నారు. ఈయన చేసిన సేవలును పలువురు అభినందించారు.ఈకార్యక్రమంలో బలిరెడ్డి అప్పారావు తథితర్లు పాల్గోన్నారు.

# హిమాచల్ నగర్ రహదారిని పునర్నిర్మించాలి



ములగాడ : జీవీఎంసీ 59వార్డ్ హిమాచల్ నగర్ ఏరియాలో సిసి రోడ్ మొత్తం శిథిలావస్థకు చేరిందని రహదారిని పునర్నిర్మించాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు పొలిమేర శ్రీనివాసరావు అధికారులను కోరారు. మంగళ వారం రహదారి ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి పూర్తిగా పాడైపోయిందని, స్థానికులు తన దృష్టి కి తీసుకొచ్చారని అయితే స్వచ్ఛ యాప్ ద్వారా జివిఎంసి కమిషనర్ కి, జివిఎంసి డిఇ, ఎఇ లకు ఫిర్యాదు చేశామన్నారు. తక్షణమే సిసి రోడ్ ను వేయించాలని ఫోన్లో ద్వారా కోరడం జరిగిందని అన్నారు. పొలిమేర వెంట వార్డ్ బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పట్టాల పంపిణీ కార్యక్రమం కోసం అధికారులు తో సమావేశం

భీమునిపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదవారి పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సంక్షేమ శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఈనెల 25 వ తేదీ నుండి చేపడుతున్న పట్టాల పంపిణీ కార్యక్రమం కోసం అధికారులు టో సమావేశం అయ్యారు , ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి పట్టాలు అందించాలనే లక్ష్యంతో 25వ తేదీన ఆనందపురం, పాలవలస లోను, 26 వ తేదీన అయినాడ, బి ఆర్ తాళ్లవలస, కోరాడ, రేవిడి, వెంకటాపురం, వెల్లంకి, గొట్టిపల్లి, గిరిజాల లోను, 28 తేదీన అన్నవరం, పెద్ద నాగమయ్య పాలెం, చిప్పాడ, అమనాం, తాళ్లవలస లోను, 29వ తేదీన కృష్ణాపురం, మద్ది, గంధవరం, అనంతవరం లోను , 30వ తేదీన దబ్బంద, గండిగుండం, కనమం, బీడీ పాలెం, రామవరం, లోను, 31వ తేదీన దాకమర్రి, మజ్జి పేట, రేఖవాని పాలెం, కాపులుప్పాడ లోను జనవరి 2వ తేదీన బిపి కళ్ళలు, సిర్లపాలెం, పేకేరు, బోని లోను , 4వ తేదీనపాండ్రాంగి, పాట్నూరు, తునివలస, రెడ్డిపల్లి, లోను 5వ తేదీన కె నగరపాలెం, చేపలుప్పాడ, టి నగరపాలెం, తాటితూరు లోను, 7వ తేదీన శొంట్యం, తర్లువాడ వేములవలస లోను పట్టాల పంపిణీ చేపట్టామని, ఇందులో రాలేదని అందోళన చెందాల్సిన అవసరంలేదని, సమీప సచివాలయానికి వెళ్లి దరఖాస్తులు నమోదు చేయవలసిందిగా కోరారు, మళ్లీ 90 రోజుల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం మొదలవుతుంది, మన రాష్ట్ర ప్రభుత్వ పార్టీలకు అతీతంగా, కులమతాలకు దూరంగా 30 వేల పట్టాలన రాష్ట్ర ముఖ్యమంతి వై యస్ జగన్మోహన రెడ్డి పేదవారికి పంపీణీ కార్యక్రమం చేపట్టారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారులు, నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణిస్తున్న కారులో మంటలు...తప్పిన పెను ప్రమాదం



గాజువాక : విశాఖ సిటి నుండి కూర్మన్నపాలెం ప్రయాణిస్తున్న కారు గాజువాక పంతులుగారి మేడ సమీపం వచ్చేసరికి ఒక్కసారిగా ఇంజిన్ లొంచి మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ చాకచక్యం గా కారును పక్కన ఆపడం తో పెనుప్రమాదాం తప్పింది. మంగళవారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. కార్ లో ఉన్న నలుగురు యువకులు పరుగులు తీశారు. ఇంతలోనే కార్ టైర్ పేలిపోయి, కార్ పూర్తిగా దగ్ధమైయ్యింది. ఈ ప్రమాదానికి కారణాలు తెలియవాల్సివుందని గాజువాక పోలీసులు తెలిపారు.

### ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో

# వైకుంఠ ఏకాదశి వ్రతములు

విశాఖపట్నం : వైకుంఠ ఏకాదశి సందర్భంగా విశాఖపట్టణం వన్ టౌన్ ప్రాంతంలోని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల వాసవి భవన్ లో డిసెంబర్ 25వ తేదిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రత ములు నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం అధ్యక్షులు గ్రంధి రామకృష్ణారావు మరియు కార్యదర్శి కంచర్ల జగదీశ్ ఒక ప్రకట నలో తెలిపారు.



నగరంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న ఆర్యవైశ్యు లందరూ పాల్గొని సత్యనారాయణ స్వామి వారి వ్రతం చేసుకొన వచ్చునని మరియు సత్యనారాయణ స్వామి వ్రతము నకు కావలసిన వస్తువులు, పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు, స్వామివారి ప్రసాదం మొదలైన సమస్త సామగ్రి యావత్తూ ఆర్యవైశ్య యువజన సంఘం వారు సమకూరుస్తారని మరియు వ్రతం అనంతరం....

భక్తులందరికి మహా అన్నప్రసాదం (భోజనం) కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని లికార్యక్రమ చైర్మెన్ శ్రీ పూసర్ల సుధీర్‌లి తెలిపారు.

ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొన దలచిన ఆర్యవైశ్యులు సంఘ కార్యాలయంలో స్వయంగా గాని లేదా చరవాణి 9246800766 లో గాని 0891-2569410 నందు సంప్రదించి వారి గోత్ర నామములు నమోదు చేసుకోవాలన్నారు.

### ఏబివిపీ జాతీయ మహా సభలు

# పోస్టర్ విడుదల చేసిన మంత్రి అవంతీ




భీమునిపట్నం : ఈ నెల 25,26 తేదీ మహారాష్ట్ర (నాగ పూర్) లో జరగనున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపీ) జాతీయ మహాసభలు యొక్క పోస్టర్ ను రాష్ట్ర పర్యటక శాఖ మరియు సంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు చేతులు మీదగా వారి క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ను విడుదల చేసారని....

ఏబివిపీ విభాగ్ ఎస్ ఎఫ్ డీ కన్వీనర లొడగల అచ్చిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బొనీ సురేష్, సత్యనారాయణ, రాజు,లక్ష్మణ్, మహేష్, గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భిక్షాటన చేసిన కోవిడ్ వారియర్స్..




పాడేరు : స్థానిక ఐటిడిఏ కార్యాలయం ఎదుట కోవిడ్ 19 స్టాప్ నర్సుల పని చేసిన వారిని కనీస సమాచారం ఇవ్వకుండా, పని చేసిన కాలంలో వేతనాలు చెల్లించలేదని, కోవిడ్ వారియర్స్ సమస్యలు పరిష్కారించని డిమాండ్ చేస్తూ రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేస్తున్నారు.బుధవారం కోవిడ్ వారియర్స్ స్టాప్ నర్సులు వినూత్నంగా మండల కేంద్రంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు..తమకు తక్షణమే విధుల్లో తీసుకోవాలని, పని చేసిన నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని, వేతనాలు ఇవ్వక పోవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోవిడ్ వారియర్స్ స్టాప్ నర్సులు, ఏ ఐ వై ఏ ఎఫ్ నాయకులు అమర్, సిపిఎం నాయకులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో చలిపులి



అనంతగిరి : మన్యంలో గజగజ వణికిస్తున్న చలి తీవ్రత పెరిగింది, అయితే గత రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత విప రీతంగా పెరిగిపోవడంతో మన్యంలో ప్రజలు చలికి గజగజ వణుకుతూ ఉన్నారు. అయితే ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకులోయ అనంతగిరి కాఫీ తోటలు, బొర్రా గృహాలు చూడ్డానికి వచ్చే పర్యాటకులు ఎంతో ఆనందంగా ఆహ్లాదకరమైన వాతావరణం చూస్తే అనంతగిరి కాఫీ తోటలు ఆగి వేడివేడి కాఫీ, బొంగు చికెన్, చికెన్ కబాబ్ ఇలా అరకు లోయ అందాలు చూస్తూ ఆహ్లాదకరమైన వాతా వరణంలో హాయిగా గడుపుతూ ఎంతో ఎంజాయ్ చేస్తున్నామని పర్యా టకులు తెలిపారు.



పట్టణాల్లో కాలుష్య గాలి నుంచి ఒక్కసారిగా చల్లని శ్వచమైన గాలిని ఆస్వాదిస్తూ పట్టణాల్లో శబ్ద వాయు కాలుష్యల నుంచి ఒక్కసారిగా ఉపశమనం లభించి భారీ ట్రాఫిక్ నుంచి విముక్తి పొందిన భావనతో కేరింత లతో ఉత్సాహాన్ని వ్యక్తపరచడం అరుకు వచ్చిన పర్యాటకులలో చూడవచ్చు

### ఎమ్మెల్యే ధర్మశ్రీ చొరవతో

# గవరవరం లో తాత్కాలిక కాజ్వే నిర్మాణం

- పరిసర గ్రామాల రాకపోకలకు ఉపశమనం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

చోడవరం : మండలంలోని గవరవరం శారదా నదిపై రాకపోకలు సాగించేందుకు నిర్మాణం చేపట్టిన తాత్కాలిక కాజ్వే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో అటువైపుగా ప్రయాణాలు సాగిస్తున్న వారు ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చొరవ తీసుకొని, పరిసర గ్రామ ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉండే విధంగా తాత్కా లిక కాజ్వే నిర్మాణం చేపట్టి పునరుద్ధరించడం తో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్ల క్రితం గవరవరం శారదా నది వంతెన కుంగిపోవడం తో, అదే స్థానంలో నూతన వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నారు. వంతెన నిర్మాణం అయ్యే వరకు పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తాత్కాలిక కాజ్వే ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు శారదానది ఉధృతి పెరిగి కాజు వే కొట్టుకుపోవడంతో స్థానికులు అటుగా ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ చొరవతో కాజు వే పునరుద్ధరించడం తో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. తాత్కాలిక కాజు వే ఎమ్మెల్యే ధర్మశ్రీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గవరవరం శారదా నదిపై వంతెన పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ధర్మ శ్రీని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులతో పాటు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గవరవరం లో శారదా నదిపై నిర్మాణం చేపట్టిన తాత్కాలిక కాజ్వే సందర్శిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

# వివేకానందుడు..యువతకు 'మార్గదర్శి'

### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం : వివేకా నందుడు.. యువతకు మార్గ దర్శి అని దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వ్యాఖ్యా నించారు. భరతమాత ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన మహనీయుడు అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.విశాఖ, వన్టౌన్లో ఉన్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. ఈ నెల 26 నుంచి జనవరి 13 వరకు.. వివేకానందుని జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నారు. జయంతోత్సవాల్లో భాగంగా 19 రోజులపాటు భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. 19 రోజుల పాటూ ప్రతిరోజు సాయంత్రం 500 మంది నిరుపేదలకు అన్నదానం చేయనున్నారు.



ఈ భారీ అన్నదాన సేవా కార్యక్రమం గోడ పత్రికలను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఈరోజు ఆవిష్కరించారు.. వివేకానంద జయంతి ఉత్సవాల్లో జరిగే కార్యక్రమాలు..

26న గాయత్రి హెూమం, 27న రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర చలనచిత్ర ప్రదర్శన, 28న చిత్రలేఖనం పోటీలు.., 29న శ్రీ శారదా దేవి జీవిత చరిత్ర , చలన చిత్ర ప్రదర్శన, 30న సిస్టర్ నివేదిత జీవిత చరిత్ర చలనచిత్ర ప్రదర్శన.. 1న ముగ్గుల పోటీలు.

2న సంకీర్తన, 3న సాగరతీరంలో.. " వివేకానంద నడక''.. నగరంలో ఊరేగింపు.. 10 వరకు ప్రతిరోజు సంకీర్తన అన్నదానం11న మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం..12 , 13 తేదీల్లో భారతీయ సాంప్రదాయ కళా కార్యక్రమాలు, మరియు సేవా కార్యక్రమాలు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు కొల్లి. సింహాచలం, ప్రముఖ సంఘ సేవకులు విల్లూరి భాస్కర్ రావు, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, మహిళా సభ్యులు ఉమాదేవి, నాగమణి, భవాని, వెంకటి, సుజాత, శ్రీరామ్ పాల్గొన్నారు.

### 3వ రోజు వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ కాంతారావు ఆధ్వర్యంలో

# శాంతి ఆశ్రమంలో అంధ విద్యార్థులకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం



విశాఖపట్నం : గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 3వ రోజు వైస్సార్సీపీ వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు ఆధ్వర్యంలో శాంతి ఆశ్రమంలో అంద విద్యార్థులకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమన్ని ఉద్దేచించి వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ బి కాంతారావు మాట్లాడుతు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముక్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలలో భాగంగా 3వ రోజు చలి కాలం నేపథ్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి స్ఫూర్తితో అంద విద్యార్థులకు దుప్పట్లు పంపిణి చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలకు ఏది అవసరమో పాదయాత్ర ద్వారా తెలుసుకొని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది అని అన్నారు. అందరికి విద్యా అందాలనే ఉద్దేశంతో అమ్మ ఒడి, ఫీజు రీఎ%శీ%బర్స్మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి బృహత్తర కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది.విద్యారంగం అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కాగితాల ధీరజ్, విద్యార్థి నాయకులు బి నిషేక్,దిడ్ల రంజిత్, గొంప సురేష్, మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లు కాలిపోయిన బాధితులకు వైసీపీ నాయకులు

### బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



భీమునిపట్నం : స్థానిక ఎగువ పేటలో గణగళ్ళ సత్యవతి పెంకుటిళ్లు షార్ట్ సర్క్యూట్ వలన సంభవించిన అగ్నిప్రమాదం లో గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు మొత్తం తగలబడి కూలిపోయింది. ఆ ఇంటి లో నివాసం ఉంటున్న గనగళ్ల సత్యవతి ,ఈమె కుమార్తె పుక్కల్ల గౌరి ,10 సంవత్సరాల మనవరాలు ఈ ప్రమాదం జరిగిన వెంటనే బయటకు రావడం వలన ప్రాణ నష్టం జరగలేదు. 1,50,000 రూ''ల ఆస్తి నష్టం జరిగింది.ఇల్లు మొత్తం ధ్వంసం అయింది. ప్రభుత్వం పరంగా ఇల్లు కట్టుకొనుటకు ఆర్థిక సహా యం అందించ వలసినదిగా మంత్రి అవంతి శ్రీనివాసరావు ని స్థానిక వై.యస్. ఆర్.సి.పి. భీమిలి 3 వ వార్డు నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు, విషయం తెలియ జేశారు. అనంతరం బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అల్లిపిల్లి నరసింగరావు, వాసుపల్లి కొండబాబు, వాసుపల్లి ఎల్లాజీరావు(రంగ) అల్లిపిల్లి అరెమ్మ, వాలంటీర్స్, పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూలో అర్హతలు సాధించిన వారు ఒకరు, అనర్హులకు పోస్టింగ్..

## ఆశా కార్యకర్తల నియామకాల్లో అధికారులు నిర్వాకం..

రాజకీయ నేతల ప్రలోభాలకు లొంగి పోస్టింగులు ఇచ్చారని బాధితులు ఆవేదన...
జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని బాధితుల మొరా..

పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పాడేరు ఐటిడిఎ పరిధిలోని ఏజెన్సీలోని 11 మండలాలలో ఉన్న 33 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న 412 ఆశా కార్యకర్తల నియామకాలకు ఇటీవల నోటిప్ కేషన్ జారీ చేశారు..ఆశా పోస్టులలు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులుకు ఈ నెల 5వ తేదీన స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఆశా పోస్టులలో పోటీలేని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు..ఆశా పోస్టుకు పోటీ ఎక్కువగా వున్న అభ్యర్థులకు ఈ నెల 8, 9 తేదీలలో అభ్యర్థులకు సంబంధించిన ప్రాధమిక కేంద్రాల్లో వైద్యాధికారులు నేతృత్వంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు..ఇంటర్వ్యూలలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు సిపార్సు మేరకు మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేశారని,ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే మెరిట్ లిస్టులో పేర్లను ఎంపిక చేశారని, ఆశా పోస్టుల ఇంటర్వ్యూలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి..

ఇంటర్వ్యూలో అర్హతలు ఒకరు, పోస్టింగ్ ఒకరికి.. చింతపల్లి మండలం జర్రెల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చౌడుపల్లి గ్రామంలో రెండు ఆరోగ్య కార్యకర్తల పోస్టులకు 7 గురు మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు..వైద్యాధికారులు నిర్వహించిన ఇంటర్వ్యూలో, ఆశా కార్యకర్తల నోటీపికేషన్ మౌఖిక నిబంధలు ప్రకారం, చౌడుపల్లి గ్రామానికి చెందిన వితంతువు 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన అభ్యర్థి కొరబు స్వర్ణ, అలాగే మరో ఆశా పోస్టుకు అభ్యర్థి అదే గ్రామానికి చెందిన కూడ భారతిని మెరిట్ సాధించినట్లు జెర్రల పి హెచ్ సి వైద్యాధికారి ఎంపిక లిస్టు చేసినట్లు బాధిత అభ్యర్థులు తెలిపారు..జర్రెల పిహెచ్ సి పరిధిలో మొత్తం 17 ఆశా పోస్టులకు ఇంటర్వ్యూలో చేసి 17 మందిని అభ్యర్థులుకు సెలక్ట్ చేసి పాడేరు, ఏ డి ఎం హెచ్ వోకార్యాలయానికి లిస్టు పంపించారని, ఏ డీఎంహెచ్ వో తుది లిస్టులో కొరబు స్వర్ణ, కూడా భారతి పేర్లను స్థానిక అధికార పార్టీ నాయకులు, అధికారులు కలసి మా పేర్లను తొలగించి అనర్హులు, మెరిట్ సాధించని వారికి తుది జాబితా పోస్టింగుల పేర్లను ఇచ్చారని బాధితులు స్థానిక విలేకరులతో బాధితుల గోడును వెలిబుచ్చారు. ఇంటర్వ్యూలో అనర్హత పొందిన అభ్యర్థులు , అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు కాసులు ముట్ట బెట్టడంతో ,ప్రజా ప్రతినిధులు సిపార్సులు మేరకు మాత్రమే అధికారులు ఆశా కార్యకర్తల ఎంపిక, పోస్టింగులు ఇస్తున్నట్లు బాధితులు వాపోరున్నారు..ఆశా కార్యకర్తల ఎంపిక, పోస్టింగ్ లపై అవినీతి, అవకతవకాలపై జిల్లా కలెక్టర్ స్పందించి, విచారణ చేపట్టి, ఇంటర్వ్యూలో అర్హత సాధించిన అభ్యర్థులకు, న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

పాడేరు ఏ డి ఎం హెచ్ వో డా.లీలా ప్రసాద్ వివరణ కోరగా.. ఆశా కార్యకర్తల ఇంటర్వ్యూలో ఎటువంటి అవినీతి, అవకతవకలు జరగలేదని,ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు,పారదర్శకంగానే ఇంటర్వ్యూలో నిర్వహించామని, ఇంటర్వ్యూ కమిటీ ఇచ్చిన మెరిట్ లిస్టు ప్రకారం, తుది లిస్టును నియామకాలకు చైర్మన్ ఐటిడిఎ పిఓ, జిల్లా కలెక్టర్ ఆమోదంతో అభ్యర్థులు నియామకాలు జరుగుతుందని ఆంధ్రప్రభ విలేకరి తెలిపారు.

# ఆర్ఓఎఫ్ఆర్ కొండపోడు పట్టాలపై అసత్యప్రచారం చేయవద్దు


మాట్లాడుతున్న గ్రామస్థులు

కొయ్యూరు : ఆర్ఒఎఫ్ఆర్, కొండ పడు పట్టాలపై అసత్య ప్రచారం తగదని కొయ్యూరు మండలం యు.చీడిపాలెం, కంపమామిడి, గొట్టెలాపడు ఉల్లిగుంట గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామాల్లో గత నెల సాగులో ఉన్న ఆర్ఒఎఫ్ఆర్, కొండ పోడు భూములకు ప్రభుత్వం వారు సర్వే నిర్వహించారన్నారు. ఆ సమయంలో మా గ్రామస్థులందరు కలిసి కష్టపడి సర్వే నిర్వహించిన సర్వేయర్లకు ఒక 20 మంది యూత్ కుర్రాళ్లు ఏకమై ప్రతీ లబ్ధిదారుడు నుండి కొంత డబ్బులు చందాలు రూపంలో సేకరించి భోజనాలు ఖర్చుల నిమిత్తం సర్వేయర్లకు ఇచ్చామన్నారు. ఇందులో ఎవరి బలవంతం లేదన్నారు. కానీ ఈ నాలుగు రోజుల నుండి ప్రచార మాధ్యమాల్లో మా స్థానిక వైసిపి నాయకులు దడాల రమేష్, పాలగెడ్డ కుమార్‌రాజా, గణేష్, సురేష్‌లు వీరు పట్టాలకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఒక దుష్ప్రచారం చేశారన్నారు. మేము మా ఇష్టపూర్వకంగా డబ్బులు ఇచ్చిన మాట అక్షరాలా వాస్తవమేనని, ఈ డబ్బులకు స్థానిక వైసిపి నాయకులకు ఎటువంటి సంబంధం లేదని వీరిపై వస్తున్న అసత్య ప్రచారంలో నిజం లేదన్నారు. గ్రామంలో వైసిపి నాయకులు దగ్గరుండి సర్వే చేయించారన్నారు. వీరికి వ్యక్తిగత వ్యతిరేక ఉన్న కొంత మంది వ్యక్తులు, కావాలని ప్రచార మాధ్యమాల్లో వచ్చేటట్లు చేస్తున్నారన్నారు. ఏదైనా ఇరువర్గాల నుండి తీసుకున్న రిపోర్టు ప్రచారం చేసి సమన్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, పల్లాల ఉబ్బలింగం, పి.పోతురాజు, సిహెచ్.సోమరాజు, ఎస్.లక్ష్మయ్యపడాల్, ఎస్.చక్రరావు, సిహెచ్.అచ్చిరాజు, పి.చిన్నారావు పాల్గొన్నారు.

# విశాఖ కరాటే పితామహులు మళ్ల సూర్యరావు జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : భారత్ షోటో గోజుర్యు కరాటే అసోసియేషన్ ఆల్ ఇండియా చైర్మన్, గ్రాండ్ మాస్టర్ మళ్ల సూర్యరావు 73వ జన్మదిన వేడుకలు గాజువాకలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్ )రాష్ట్ర అధ్యక్షులు అమరపిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ సూర్య రావుని తమ విద్యార్థులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కరాటే కార్యవర్గ సభ్యులు వెంకట్, కాకినాడ ఈశ్వర రావు, యం సుధాకర్,వి శ్రీహరి, అమరపిని వెంకట్రావు,తై ప్రకాష్, బాల భాను, గణేష్ మహారాణా,జిల్లా కరాటే కార్యవర్గ సభ్యులు బ్రహ్మాజీ,పి బాలకృష్ణ, గుండి జానకీరాము, ఎనాని,యం పీటర్,తదితరకరాటే మాస్టార్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సిపిఆర్‌వో శ్రీహరికి అంబటి రాంబాబు పరామర్శ



దేవరాపల్లి : ఇటీవల తండ్రి మరణంతో విషాదంలో ఉన్న ముఖ్యమంత్రి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (సి పి ఆర్ ఓ ) పూడి శ్రీహరి కృష్ణమనాయుడులను గుంటూరు జిల్లా సత్తెనపల్లి ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ రాష్ట్ర నాయకులు అంబటి రాంబాబు బుధవారం మండలంలోని మామిడిపల్లి గ్రామం లో పరామర్శించారు. గతంలో తన తండ్రి పూడి సింహాచలం నాయుడు (సర్కార్) సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు ఉన్నారు.

# సామాజిక బాధ్యతతో తోడ్పాటునందిస్తున్న కర్మేల్ మినిస్ట్రీస్

## - ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని




ఏలూరు : అనాధలకు, పేదలకు, వితంతువులకు సామాజిక బాధ్యతతో తోడ్పాటును అందించి స్వచ్ఛందంగా సేవలందిస్తున్నా కర్మేల్ మినిస్ట్రీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు. ఏలూరులోని కర్మేల్ మినిస్ట్రీస్ ఆవరణంలో బుధవారం అనాధలకు, వితంతువులకు, వృద్ధులకు బట్టలు నిత్యవసర వస్తువులు మంత్రి ఆళ్ల నాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ కర్మేల్ మినిస్ట్రీస్ నిర్వాహకులు ఎబినేజర్ శాస్త్రి దంపతులు నిబద్ధతతో నిస్వార్థంగా ప్రజలను ఆదుకోవాలని ఉదార స్వభావం తో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని మంత్రి ఆళ్ల నాని అన్నారు. ప్రతి ఏడాది ఎంతోమంది అనాధలకు తమ వంతు సహకారం అందిస్తూ పేదలకు చేదోడువాదోడుగా ఉంటున్న కర్మేల్ మినిస్ట్రీస్ భవిష్యత్తులో ఇదేవిధంగా గాసహకారం అందించాలని ప్రభుత్వ పరంగా ఏ అవసరం ఉన్నా తన సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి ఆళ్ల నాని చెప్పారు. రెండు రోజులలో ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ పర్వదినాన ఆనందోత్సవాల మధ్య జరుపుకోబోతున్నాం తరుణంలో పేదలందరికీ అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం ఒక మంచి పరిణామం అని కర్మేల్ మినిస్ట్రీస్ ను ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా వెసులుబాటు కలిగిన దాతలు ముందుకు వచ్చి చేయూతను అందించాలి అని మంత్రి ఆళ్ల నాని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రతి క్రైస్తవ కుటుంబానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ డిసెంబర్ 25 పండుగ నాడు ప్రజలందరూ మీ మీ కుటుంబాలలో ఏసుక్రీస్తు పుట్టుకను సంతోషాలతో జరుపుకోవాలని ఒకరి పట్ల ఒకరు ప్రేమ దయ అనురాగం ఆప్యాయత కలిగి ఉండాలని ప్రభువైన ఏసుక్రీస్తు చెప్పిన విధంగా ఒకరికొకరు ఆత్మీయతతో ఉండాలని క్రీస్తు మార్గంలో పయనించాలని మంత్రి ఆళ్ల నాని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్మేల్ మినిస్ట్రీస్ అధినేత ఎబినేజర్ శాస్త్రి దంపతులు, వైయస్సార్ పార్టీ నాయకులు మున్నుల జాన్ గురునాథ్, నూక పెయ్యి సుధీర్ బాబు, నెరుసు చిరంజీవి, కిలాడి దుర్గారావు, మామిళ్ళపల్లి జయప్రకాష్, డాక్టర్ దిరిశాల వరప్రసాద్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పోరాటానికి మద్దతు తెలిపిన సనపల వరప్రసాద్

## మాధవధారలో ప్రజా సంఘాల నిరాహార దీక్ష



మాధవధార : మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్న రైతులకు మద్దతుగా మాధవధారలో సిఐటియు,డివైఎఫ్ఐ,ఐద్వా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షకు 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారితో పాటుగా కూర్చొని నిరసన వ్యక్తం చేసారు.డిల్లీ చుట్టుపక్కల గత 27 రోజులుగా వీరోచితంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ నిరసన దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ రైతుల పోరాటం అమోఘం అని అన్నారు.ఈ పోరాటంలో రైతులు గెలవాలని, రైతులకు అండగా ప్రజలంతా నిలబడాలని అన్నారు.ఈ 3 చట్టాలను మోడీ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే ఈ ప్రభుత్వాలు దేశం సంపదను కార్పొరేట్లకు ఇచ్చేశారని,చివరకు వ్యవసాయాన్ని కూడా అంబానీ,అదాని,ఐటిసి వంటి కార్పొరేట్ లకు ఇచ్చేస్తే ప్రజలకు ఆహార భద్రత లేకుండా పోతుంది అని అన్నారు.ఈ పోరాటాన్ని మరింతగా అభివృద్ధి చేసి రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. రైతులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం అబద్దపు ప్రచారం అదేపనిగా చేస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనాలోచిత ఆలోచనలతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,రాబోయే కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈకార్యక్రమంలో కంచరపాలెం మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ,సిఐటియు నాయకులు ఎస్.రాంగోపాల్, కూన వెంకటరావు,జివిన్ మూర్తి, పప్పల రామచంద్రరావు,అన్నెపు ఈశ్వరరావు, ఒ అప్పారావు, బి. పాపారావు, డివైఎఫ్ఐ నాయకులు రాజు,శ్రావణ్, ఐద్వా నాయకులు శ్రీదేవి, జనార్దనమ్మ,అనురాధ, పార్వతి,50వ వార్డు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలను ఆదుకోవాలి

## - వైస్ చైర్మన్ పీసీసీ బీసీ సెల్ మూల వెంకటరావు



విశాఖపట్నం : రాష్ట్ర విద్యా రంగంలో ముఖ్య భూమిక పోషిస్తున్న ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిసిసి బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు. కరోనా, లాక్ డౌన్ వలన ప్రైవేట్ విద్యా రంగం ఎంతో సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో 15 వేల ప్రైవేటు పాఠశాలల్లో 3.5 లక్షల మంది ఆధార పడి బతుకుతున్నారు. 40 శాతం ఫీజులు ఆగిపోయి జీతాలు ఇవ్వలేక, భవనాల అద్దెలు చెల్లించలేక చాలా మంది ఉద్యోగులను తొలగించారు.ప్రస్తుత పరిస్థితుల్లో బడ్జెట్ స్కూల్ లను బతికిస్తే సగం విద్యావ్యవస్థ ను రక్షించినట్లు అవుతాము. భారతదేశంలో మన రాష్ట్రంలో ఇప్పటికే విద్యా రంగం దిగువ స్థాయిలో ఉంది. కేవలం లాభాల కోసం విద్యాసంస్థలు నడుపుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలకు భిన్నంగా చిన్న చిన్న బడ్జెట్ పాఠశాలలు నడుస్తు న్నాయి. పాఠశాల విద్యార్థులకు అన్ని చేస్తున్నారు. వారికి విద్యా బుద్ధులు నేర్పే వారికి ఏమీ అందడం లేదు. సినిమా థియేటర్లకు విద్యుత్ బిల్లు రద్దు చేసినట్లే చిన్న చిన్న పాఠశాల లను కూడా ఆదు కోవాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అందరికీ అన్ని చేస్తున్నారు. పాఠశాల సిబ్బం దిని, యాజమాన్యాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి ఆదుకోవాలని కోరుతున్నాము.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గం రామాపురం ఎమ్మెల్యే అదీప్ రాజు క్యాంపు కార్యాలయంలో ఇళ్ల పట్టాల లబ్ధిదారుల తో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే అధీప్‌రాజు పాలాభిషేకం చేశారు.

# ఇళ్ల స్థలాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్


ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

నాతవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇళ్ల స్థలాలను నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య బుధవారం పరిశీలించారు. నాతవరం సంబంధించిన 223 స్థలాలను, వల్సంపేటకు సంబంధించిన 68 స్థలాలను పరిశీలించారు. అలాగే జిల్లేడుఊడి, లక్ష్మీపురం, పెద్దజగ్గంపేటలో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. 25న జరుగు పంపిణీ కార్యక్రమాన్ని సిద్దంగా ఉండాలని తహశీల్దార్ జానకమ్మను ఆదేశించారు. అనంతరం ఎర్రవరంలో డ్రైనేజీ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జానకమ్మతో పాటు మండల సర్వే సత్యనారాయణ, విఆర్వో రమేష్, చిన్నబ్బాయి, నారాయణరావు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్ల పట్టాల పంపిణీ

## - ఇది పేదల ప్రభుత్వం -అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం

## - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



ఏలూరు : పార్టీలు, కులాలు, మతాలు అతీతంగా ఏలూరు నియోజకవర్గం లో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని చెప్పారు..బుధవారం రాత్రి ఏలూరులోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గం 50 డివిజన్లకు సంబంధించి పార్టీ ఇంచార్జ్ లు,నియోజకవర్గ నాయకులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలను ఆదుకుని వారికి కూడు, గూడు కల్పించాలనే లక్ష్యంతో ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు మరోవైపు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని డిసెంబర్ 25న ఉచితంగా ఇళ్ల పట్టాల తో పాటు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఏడు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఇల్లు కూడా కట్టించి పేదలకు ఇవ్వనున్నామని మంత్రి ఆళ్ల నాని చెప్పారు.. ఇది పేదల ప్రభుత్వం అని అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి ఇళ్ల పట్టాల అందించడానికి డివిజన్ల వారీగా సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశామని ఇళ్ల పట్టాల పంపిణీ కి సక్రమంగా అందరికీ అందేలా చేయడానికి డివిజన్ ఇంచార్జి లతోపాటు సమన్వయ కమిటీ లను ఏర్పాటుచేసి చేశామని అంతే కాకుండా డివిజన్ కమిటీలను సమన్వయం చేస్తూ ఏలూరు టౌన్ కి సంబంధించి మరో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి ఆళ్ల నాని చెప్పారు.. అధికారులు టౌన్ సమన్వయ కమిటీలు ఆయా డివిజన్ల కమిటీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల పట్టాల పంపిణీ దిగ్విజయంగా జరగడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆళ్ల నాని చెప్పారు..ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఎం ఆర్ డి బలరాం, బుద్ధని శ్రీనివాస్, అక్కి శెట్టి చందూ, మామిళ్ళపల్లి జయప్రకాష్, దిరిశాల వరప్రసాద్, గుడి దేశి శ్రీనివాస్, నూక పెయ్యి సుధీర్ బాబు, మున్నిల జాన్ గురునాథ్, బండారు కిరణ్ కుమార్ , కంచన రామకృష్ణ, ఆయా డివిజన్ల ఇన్చార్జిలు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# విజిలెన్స్ ఇంఛార్జ్ అడిషల్ ఎస్పీగా జి.స్వరూపరాణి



కంచరపాలెం : డివిజనల్ విజిలెన్స్ ఇంచార్జ్ అడిషల్ ఎస్పి గా జి.స్వరూపరాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఎం.వి.పి కొలని వద్ద నున్న కార్యలయంలో బుదవారం బాద్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ కు చెందిన ఆమే శ్రీకాకుళం , పాలకొండ , హైదరబాద్ , గుంటూరు తదితర జిల్లాలో డిఎస్పి గా విదులు నిర్వహించారు . అనంతరం 2019 లో విశాఖ వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి గా విదులు నిర్వహించిన ఆమే పలు కేసుల్లో కీలకంగ వ్యవహరించారు . ముఖ్యంగా మహిళలకు చట్టాలపై అవగహన కల్పించటం , మహిళల ఫిర్యాదులపై తక్షణం స్పందించేవారు . అనంతరం రివిజనల్ విజిలెన్స్ ఇంచార్జ్ అడిషల్ ఎస్పి గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉతర్వులు జారీ చేసారు. ఇంచార్జ్ అడిషల్ ఎస్పి గా బాధ్యతులు స్వీకరించిన ఆమే ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న నిత్యవసర వస్తువులు పక్కదారి పట్టకుండా సిబ్బందికి సమన్వయ పరుస్తూ దాడులు నిర్వహించటంతో పాటుగా నిత్యవసర వస్తువులు లబ్దిదారులకు సక్రమంగా అందేలా చర్యలు చేపడుతామన్నారు . నిత్యవసర వస్తువుల నాణ్యత , హెూటల్ ,రెస్టారెంట్ లో ఆహార పదార్థాల నాణ్యతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తమన్నారు.

ఈమేరకు బాద్యతలు స్వీకరించి ఆమేకు విజిలెన్స్ అదికారులు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు.

# ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్నదే మన జగనన్న లక్ష్యం

## - బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్న సీఎం జగన్

## - ఇళ్ల పట్టాల పంపిణీ కి మద్దతుగా కేకే రాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



అక్కయ్యపాలెం: ప్రతీ పేద వాడికి సొంత ఇల్లు ఉండాలనేదే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అన్నారు. ఈ నెల 25 న సుమారు 27 లక్షల 60 వేల మహిళామతల్లుల పేరిట పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టారని, దాంతోపాటు 15 లక్షల ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన చేసే కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయబోతున్న నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో విశాఖలో జాతీయ రహదారి తాటిచెట్లపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి 80 ఫీట్ రోడ్ వాటర్ ట్యాంక్ వరకు లబ్ధిదారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పేద, బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమ మే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తూ అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని , అలాగే ప్రతీ పేద వాడికి సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశం తో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఈ నెల 25న ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు అందరితో ఈ భారీ ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో లబ్ధిదారులు, మాజీ కార్పొరేటర్ లు , వార్డు అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, బి సి సంఘాల చైర్మన్ లు, డైరెక్టర్ లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఏపీలో కొత్తగా 379 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో 57,716 నమూనాలు పరీక్షించగా 379పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య8,79,718కు చేరింది. కొత్తగా ముగ్గురు కరోనా బాధితులు మృతి చెందడంతో ఆ సంఖ్య7,085 కి చేరింది.



అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని సతి సమేతంగా దర్శించి పూజలు నిర్వహించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ దంపతులు

# ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కు కల్పించడానికే రీ సర్వే

## అందరి మనస్సుల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా పాలన

## రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం : ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కు, రక్షణ కల్పించడానికే రీ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. పాద యాత్ర లో భూ సమస్యల పై ప్రజల ఆవేదనలను విని మేనిఫెస్టో లోనే సుపరిపాలన, రీ సర్వే లను పొందుపరచడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారంగానే రాష్ట్రమంతటా రీ సర్వే జరపడం జరుగుతోందని మంత్రి అన్నారు. బొండపల్లి మండలం తమటాడ గ్రామంలో వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా కార్యక్రమాన్ని బుధవారం మంత్రి ప్రారంభించారు. సర్వే రాయిని వేసి భూమి పూజ చేసారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రమంతటా వెయ్యి కోట్ల రూపాయల ఖర్చు తో 4500 బృందాలతో 17 వేల గ్రామాల్లో ఈ సర్వే మూడు దశలలో జరిగి జనవరి 2023 నాటికీ ముగుస్తుందని తెలిపారు. ప్రభుత్వమే సరిహద్దులను నిర్ణయించి, సర్వే రాళ్ళను ఉచితంగా వేసి హక్కు దారునికి అందిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికి మొబైల్ కోర్ట్ లు వస్తాయని, అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తారని, ఏ ఒక్కరు వేరే కోర్టుకు గాని, పోలీస్ స్టేషన్ లకుగాని వెళ్ళే అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం దూర దృష్టి తో అలోచించి ప్రజలకు మేలు జరిగేలా ఈ పథకాన్ని తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రతిపక్షం అవాస్తవాలను చెప్తూ తప్పుడు రాతలు రాయిస్తుందని అన్నారు. అవకాశం ఉన్నపుడే ప్రజలకు మేలు జరిగే పనులు చేసి వారి మనస్సులో శాశ్వతంగా నిలిచి పోవాలని అన్నారు. తమటాం గ్రామం లో 466 ఎకరాల్లో సర్వే చేయనున్నామని, ఈ సర్వే మీకు కావాలా వద్దా అని వేదిక పై నుండి మంత్రి అడుగగా కావాలి కావాలి అంటూ ప్రజలు హర్ష ధ్వానాల మధ్య తెలియజేసారు. గ్రామ సచివాలయ ఉద్యోగాలను మెరిట్ ప్రాతిపదికన, పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా నియామకాలు చేపట్టామని తెలిపారు. అనేక మంది యువకులు తమ కర్తవ్యాలను చిత్త శుద్ధితో చేసి గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. గతం లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కూడా లంచాలు లేకుండా దొరికేవి కాదని ఎద్దేవా చేసారు. ముక్కోటి ఏకాదశి పర్వ దినాన పేదలందరికీ ఇళ్ళు పథకం ద్వారా పేదల స్వంతింటి కలను నిజం చేస్తున్నామన్నారు.

సభాధ్యక్షత వహించిన గజపతి నగరం శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య మాట్లాడుతూ సర్వే లో భూ సమస్యలు బయట పడతాయని, ఏమైనా ఉంటె సచివాలయాల్లో ఫిర్యాదు చేయాలనీ తెలిపారు. వంద సంత్సరాల క్రితం జరిగిన సర్వే వలన నిజమైన హక్కు దారునికి ఇప్పటికి పట్టా దొరక లేదని, ఈ సర్వే తో శాశ్వత పట్టాను పొందుతారని అన్నారు. గజపతి నగరం నియోజక వర్గానికి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 630 కోట్ల పనులు జరిగాయని తెలిపారు. రహదారుల కోసం సుమారు 200 కోట్లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. బొండపల్లి నుండి తమటాం రహదారిని పిఎంజిఎస్వై క్రింద వచ్చే ఏడాది లోగ పూర్తి చేస్తామని తెలిపారు. డిగ్రీ కళాశాల మంజూరు, , 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చడం తదితర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అవినీతి రహిత పాలననందిస్తూ , ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ మాట్లాడుతూ సమగ్ర శాస్త్రీయంగా భూ సర్వే ను జరిపి యజమానులకు శాశ్వత హక్కును కల్పించిన ప్రబుత్వానికి రుణ పది ఉంటామని అన్నారు. రైతు బాందవునిగా జగన్మోహన్ రెడ్డి పేరును గుర్తించారని, రైతు భరోసా కేంద్రాల ద్వార రైతు ముంగిటకే సేవలను అందించడమే కాక రైతు భరోసా, నష్ట పరిహారాలను, జల కళ ద్వార ఉచిత బోరు, మోటార్ ను అందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. హరి జవహర్ లాల్ మాట్లాడుతూ ప్రతి పట్టాదారునికి ఆనందం కలిగే రోజు వస్తుందని అన్నారు. పురపాలక శాఖ లో దేశ వ్యాప్తంగా 9 అవార్డులు రాగా ఆంధ్ర ప్రదేశ్ కే 6 అవార్డులు రావడం విశేషమని, మంత్రి గారి పట్టుదల, కృషి, శ్రమ , నిజాయితీ కి ఇది నిదర్శనమని అన్నారు. ఏ శాఖ నైన సమర్ధవంతంగా నిర్వహించే మంత్రిగారి జిల్లాలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

ఈ సమావేశం లో శాసన మండలి సభ్యులు డా. సురేష్ బాబు, సంయుక్త కలెక్టర్ డా. జి.సి.కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ విధేకర్ , ఆర్.డి.ఓ భవాని శంకర్, కే.ఆర్.సి ఉప కలెక్టర్ బలత్రిఉపుర సుందరి, మండల ప్రత్యేకాధికారి నాగమణి, సర్వే అండ్ ల్యాండ్ శాఖ ఎ.డి పోలరాజు, తహసిల్దార్, ఎంపిడిఓ , మాజీ సర్పంచ్ లు, ఎం పి పి లు, సర్వేయర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని జిల్లా లీగల్ సెల్ కోర్ కమిటీ న్యాయవాదుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

## - ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లా లీగల్ సెల్ కోర్ కమిటి న్యాయవాదుల ఆధ్వర్యంలో స్థానిక సింధురా ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు విజయసా యిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా సుమారు 50 మంది న్యాయవాదులు ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ న్యాయ పరిరక్షణ లో సారధులైనా న్యాయ వాదులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినంద నీయమని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండదండగా న్యాయవాదులు తమ పూర్తి సహాయ సహకారాలు చేస్తున్నారని విజయ సాయిరెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ ఎంవి సత్యనారాయణ, నగర అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కేకే రాజు, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు, రాష్ట్ర లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కోర్ కమిటీ అధ్యక్షుడు జి ఏం రెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్స్ బ్రహ్మారెడ్డి, కృష్ణమోహన్ మరియు లీగల్ సెల్ ప్రతినిధులు కరణం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com